
MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 37 | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఏపీ గవర్నర్ ప్రసంగం
- ఉభయ సభలను ఉద్దేశించి బడ్జెట్ సమావేశాల తొలిరోజు ప్రసంగం
- రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.17.62 లక్షల కోట్లకు చేరిందని వెల్లడి
- తలసరి ఆదాయం రూ.2.95 లక్షలకు పెరిగిందని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ పాలనపై 7 శ్వేతపత్రాలు విడుదల చేశామని వెల్లడి





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రక్రియ పక్కాగా గాడిన పడిందని, ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ జాగ్రత్తతో కూడిన ప్రాధాన్యతలు, సంస్కరణల ద్వారా రాష్ట్రం వృద్ధి పథంలోకి తిరిగి వస్తోందని గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత 21 నెలల్లో ప్రభుత్వం మౌలిక సంస్కరణలను పూర్తి చేసిం దని, అన్ని రంగాల్లోనూ స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన - మిగతా3లో



# మరో 15 ఏళ్లు మనం ఇలాగే బలంగా నిలబడాలి



- ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో అభివృద్ధి సాధ్యమని స్పష్టం
- ప్రభుత్వ విజయాలను ఎమ్మెల్యేలు ఓన్ చేసుకోవాలి.. సభకు తప్పనిసరిగా హాజరుకావాలి
- కేంద్రం సహకారంతోనే పోలవరం, అమరావతి, స్టీల్ ప్లాంట్ వంటివి గాడిన పడ్డాయి
- విభేదాలుంటే అంతర్గతంగా చర్చిద్దామని పవన్ పిలుపు
- వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండండి: మూడు పార్టీలకు పవన్ కల్యాణ్ సూచన
- చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం
- వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన
- హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని వైసీపీ చూస్తోందని ఆరోపణ

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి మరో 15 ఏళ్ల పాటు ఐక్యంగా, బలంగా కొనసాగాలని, అప్పుడే గుజరాత్ తరహాలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఏ స్ఫూర్తితో నిలబడ్డామో, అదే ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అసెంబ్లీ - మిగతా3లో

# కొడంగల్‌లో ఓటేసిన సీఎం.. మధిరలో డిప్యూటీ సీఎం



- మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు
- మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి
- కేంద్రమంత్రి బండి సంజయ్, కామారెడ్డిలో షబ్బీర్ అలీ..

## గ్రూప్-1లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు

# సిట్ ఏర్పాటు

- గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు
- అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటుకు ఆదేశం
- పత్రాలు తారుమారు చేశారా అనేదాన్ని ఫోరెన్సిక్ నిపుణులతో నిర్ధారించాలని వెల్లడి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

గ్రూప్-1 ప్రధాన పరీక్షా పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జవాబుపత్రాల మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అడిషనల్ డీజీ స్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని స్పష్టం చేసింది. మార్చి 16 లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. గ్రూప్-1 పరీక్షా పత్రాల - మిగతా3లో





## 20 నెలల పాలన..

# 60 విజయాలు

- కూటమి నేతలకు జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు
- ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురో గమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని - మిగతా3లో

అంకుశం
సాయంకాలం దినపత్రిక
బుధవారం 11 ఫిబ్రవరి 2026

# 20 నెలల పాలన.. 60 విజయాలు..

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటీన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.
24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు.
25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు.
26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం.
27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన.
28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు.
29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం.
30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు.
31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం.
32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం.
33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన.
34. విద్యుత్ చార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం.
35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక.
36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు.
37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు.
38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్.
39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్.
40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు.
41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ.
42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం.
43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం.
44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం.
45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం.
46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు.
47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు.
48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ.
49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ.
50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.
51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు.
52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు.
53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు.
54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం.
55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం.
56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు.
57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ.
58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు.
59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు. 60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# మెడికల్, ఫార్మా మాఫియాపై ఈ నెల 14న సిపిఐ ఆందోళనలు






అంకుశం న్యూస్ విజయవాడ ఫిబ్రవరి 11

రాష్ట్రవ్యాప్తంగా మెడికల్, ఫార్మా రంగాల్లో నెలకొన్న మాఫియా ధోరణులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలు, మెడికల్ రంగంలోని నిరుద్యోగ యువత, ప్రజా సంఘాలు, మేధావులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రాష్ట్రంలో మెడికల్ రంగం ఒక పెద్ద మాఫియాగా రూపాంతరం చెందిందని, నకిలీ మందుల వినియోగం ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఆందోళనలకు సంబంధించిన పోస్టర్‌ను విజయవాడ దాసరి భవన్‌లో పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఈశ్వరయ్య విడుదల చేశారు.

ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మెడికల్ మరియు ఫార్మా మాఫియాను నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో దశాబ్దం క్రితమే నిషేధించిన ఔషధాలను కొనుగోలు చేసి, వాటిని తెలుగు రాష్ట్రాలకు తీసుకువచ్చి, నిల్వల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని ధ్వజమెత్తారు. చిన్నపిల్లలకు సంబంధించిన ఒక నిషేధిత టానిక్ మార్కెట్‌లో విస్తృతంగా విక్రయమవుతున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్, డ్రగ్స్ యంత్రాంగం సంవత్సరానికి సుమారు రూ.1000 కోట్ల వరకు లంచాల రూపంలో ఈ బోగస్ మాఫియా, తయారీదారులు, పంపిణీదారుల నుంచి స్వీకరిస్తున్నట్లు ప్రాథమిక అంచనాలు ఉన్నాయన్నారు. ఈ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక మార్లు తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఆందోళనలకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 60 వేల మందుల దుకాణాలు కొనసాగుతున్నాయని, అందులో బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ వంటి అర్హతలు కలిగిన వ్యక్తులు ఎంతమంది ఉన్నారో స్పష్టత లేదని పేర్కొన్నారు. ఒకవైపు 30 వేల మంది అర్హత కలిగినవారు లేరని, మరోవైపు 30 వేల మంది బోగస్ సర్టిఫికెట్లతో అనర్హులు మందుల విక్రయాలు నిర్వహిస్తున్నారన్నారు. ఫార్మసీ చదివిన యువత భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు సుమారు 4 వేల బోగస్ సర్టిఫికెట్లను రద్దు చేసిన సందర్భాలున్నాయని తెలిపారు. మందుల విక్రయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అవగాహన లేని వ్యక్తులతో విక్రయాలు నిర్వహించడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పని హెచ్చరించారు.

కార్పొరేట్ వైద్య సేవలు సామాన్యులకు అందని స్థితికి చేరుకున్నాయని, అనవసర పరీక్షలు, మందులు సూచించి వ్యాపార దృష్టితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2010 చట్టానికి విరుద్ధంగా కార్పొరేట్ ఆసుపత్రుల కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలు సంపాదించే రూపాయిలో 75 శాతం వైద్య ఖర్చులకే వెళ్తున్న దుస్థితి నెలకొందన్నారు. ఫార్మా కంపెనీలు లాభాపేక్షతో నాణ్యతా ప్రమాణాలను విస్మరిస్తున్నాయని, ప్రజారోగ్యాన్ని వ్యాపారంగా మార్చే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్‌షిప్ (పీపీపీ) పేరిట వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే చర్యలు ప్రభుత్వం చేపడుతోందని, దీనివల్ల ప్రభుత్వ వైద్యసంస్థలు నిర్వీర్యమవుతున్నాయని విమర్శించారు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత అని గుర్తుచేశారు.

కార్పొరేట్ ఆసుపత్రుల్లో మరణించిన వారికి కూడా చికిత్స పేరుతో డబ్బులు వసూలు చేసిన ఘటనలు వెలుగులోకి రావడం విచారకరమన్నారు. డయాగ్నస్టిక్ సెంటర్ల పేరుతో కమిషన్ల కోసం ప్రజలను దోచుకుంటున్నారన్నారు. రోగాల వారీగా చికిత్స ఖర్చులు, మందుల ధరలు, ఫీజులు నిర్ధారించే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ప్రజా ఉద్యమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు ప్రకటించి, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించిందని, 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని విమర్శించారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసమే చట్టాలు మార్పు చేశారని ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు దేశాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి భవిష్యత్తులో నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ అంశాలపై ఈ నెల 12న జరగనున్న సార్వత్రిక సమ్మెలో 550కిపైగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు. సిపిఐ శ్రేణులు, ప్రజా సంఘాలు విస్తృతంగా పాల్గొని సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి, పి. దుర్గాభవాని, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

మూల్యాంకనంపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై దాఖలైన అప్పీల్ పిటీషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది.

ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది.

### 2018లో గ్రూప్-1 నోటిఫికేషన్

2018లో అప్పటి ప్రభుత్వం 169 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా 2019లో పరీక్షలను నిర్వహించారు. 2021లో పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. జవాబుపత్రాలను డిజిటల్ వాల్యూయేషన్ చేశారని నోటిఫికేషన్ ప్రకారం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు 2021లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్‌పై విచారించిన న్యాయస్థానం మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఏపీపీఎస్సీ 2022లో మాన్యువల్‌గా మూల్యాంకనం జరిపిన తర్వాత ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షా జవాబు పత్రాలను హ్యాయ్ ల్యాండ్‌లో ఒకసారి, వేరే ప్రాంతంలో మరోసారి మూల్యాంకనం జరిపారని దీనివల్ల తాము అనర్హులు అయ్యామని పలువురు అభ్యర్థులు 2022లో హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

### 2024 మార్చి 13న కీలక తీర్పు

ఈ వ్యాజ్యాలపై హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపింది. ఈ దశలో ఇంటర్వ్యూలను నిలువరించలేమన్న న్యాయస్థానం ఇంటర్వ్యూ నిర్వహించేందుకు అనుమతినిచ్చింది. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వారిని ఉద్యోగాల్లో నియమించాలని కోర్టు సూచించింది. నియామకాలు జరిపే సమయంలో అభ్యర్థులు కోర్టు తుది తీర్పుకు లోబడే ఉండాలంటూ అండర్ టేకింగ్ లెటర్ తీసుకోవాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయన్న కారణంతో పరీక్షను రద్దు చేసి, తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న కీలక తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలు పొందిన వారు, పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్లు వేశారు. 'అప్పీళ్లలో' ఉద్యోగాలకు ఎంపికన అభ్యర్థులు కొందరు దాఖలు చేసిన 'అనుబంధ పిటిషన్లపై' హైకోర్టులో వాదనలు ముగిశాయి. మాన్యువల్ మూల్యాంకనంలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

## ఏపీ ఏఐ లివింగ్ ల్యాబ్స్‌కి ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరుచుకున్న అనధికార ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకూ అనుమతికి క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని సర్వే నెం.29/8లోని 3.84 ఎకరాల భూమిని "కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం" కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎన్ఆర్ఈడీసీఏపీ(చీ=జుణజూూా)కి కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదించనుంది. నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో 1500 ఎకరాలు భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం ఎన్ఆర్ఈడీసీఏపీకి కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదించనుంది.

విశాఖపట్నం ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో 18.57 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయింపుపై మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ఏపీఎస్డీసీ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలపనుంది. డీఎస్‌డబ్ల్యూఎస్ (సవరణ) బిల్లు 2026ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి మెరినా అభివృద్ధికి (పీపీపీ మోడల్) 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన, టెండర్లకు ఆహ్వానించింది. పీఎంఏవై గ్రామీణ్ 2.0లో యూనిట్ ఖర్చు రూ.2 లక్షల 39 వేలుగా నిర్ణయించి క్యాబినెట్ అంగీకారం తెలపనుంది. రామాయపట్నం పోర్ట్ అభివృద్ధి కార్పొరేషన్ రుణ పునర్వినియోగం, రాష్ట్ర హామీ, కంఫర్ట్ లెటర్ జారీ తదితర అంశాలపై మంత్రివర్గం చర్చించింది. ఎన్నికల ఓటర్ల జాబితా ప్రచురణకు ఏడాదికి 4 అర్హత తేదీలను కల్పించేందుకు సవరణ బిల్లుకు కేబినేట్ ఆమోదించింది. యాగంటి పీఎస్పీ (1000 ఎండబ్ల్యూ), రాజుపాలెం పీఎస్పీ (800 ఎండబ్ల్యూ) ప్రాజెక్టులను ఏపీ జెన్కో స్వతంత్రంగా అమలు చేయడానికి ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపి ట్రాన్స్‌కోలో కడప జోన్ పరిపాలన కోసం అసిస్టెంట్ సెక్రటరీ పోస్టు సృష్టి ప్రతిపాదనకు ఆమోదం తెలపనుంది. సుజ్లాన్ & యాక్సిస్ సంస్థల అభ్యర్థన మేరకు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల అమలు గడువును మరో 2 సంవత్సరాలు పొడిగిస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

## రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియ గాడిన పడింది

-మొదటిపేజీ తరువాయి

ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు తమ ప్రభుత్వానికి అప్పగించారని గవర్నర్ గుర్తుచేశారు. "గత కొన్నేళ్ల ఆర్థిక ఒత్తిడి తీవ్ర అసమతుల్యతలను సృష్టించింది. అనేక రంగాల్లో గణనీయమైన అప్పులు పేరుకుపోయాయి. అయినా, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, రుణ వ్యయాలను తగ్గించడానికి, విశ్వసనీయతను తిరిగి సంపాదించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. స్వర్ణాంధ్ర దార్శనికతతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పనితీరు మెరుగుపడిందని గవర్నర్ తెలిపారు. "2025-26 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (+ూణూ) గత ఏడాది రూ.15.91 లక్షల కోట్ల నుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. ఇది 10.75 శాతం నామమాత్రపు వృద్ధి రేటును సూచిస్తోంది. రాష్ట్ర తలసరి ఆదాయం గతేడాది రూ.2.66 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ రంగంలో 7.83 శాతం, పరిశ్రమల రంగంలో 9.53 శాతం, సేవల రంగంలో 12.94 శాతం వృద్ధి సాధించాం" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన దుష్పరిపాలనపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఏడు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రజాధనం దుర్వినియోగం, పోలవరం ప్రాజెక్టును పట్టాలు తప్పించడం, విద్యుత్ రంగం విధ్వంసం, సహజ వనరుల దుర్వినియోగం, అవినీతిమయమైన ఎక్సైజ్ విధానాలు, శాంతిభద్రతల క్షీణతతో పాటు భవిష్యత్ రాజధాని అమరావతిని నాశనం చేసే లక్ష్యంతో చేసిన మూడు రాజధానుల ప్రతిపాదన వంటి అంశాలను ఈ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'సూపర్ సిక్స్' హామీలను నెరవేర్చడంపై దృష్టి సారించామని, క్రమంగా పాలనను పునరుజ్జీవనం నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లామని గవర్నర్ తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనే జాతీయ ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని 'సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన'దిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పరివర్తన యజ్ఞంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన బలంపై విశ్వాసంతో, ఐక్య లక్ష్యంతో ఏపీ ముందుకు సాగుతోందని, ప్రతి పౌరుడూ గౌరవంగా, అవకాశాలతో జీవించే భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# చంద్రబాబు తప్పుడు వ్యాఖ్యలు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి: మాజీ ఎమ్మెల్యే సత్తి

## – లడ్డూలో ఎటువంటి కల్తీ లేదని క్లీన్ చిట్

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి::** తిరుమల లడ్డూ ప్రసాదం లో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, గొడ్డుమాంసం కలిసిందని సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు.మంగళవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు ప్రచారం తో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట, కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలు ఎన్ డి ఆర్‌బి, ఎన్ డిడి బి ల్యాబ్ లు లడ్డూ ప్రసాదం లో ఎటువంటి కొవ్వు, గొడ్డుమాంసం కలవలేదని నిర్ధారణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.నిజాలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా దుష్ట ప్రచారం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఎంతో పవిత్రమైన లడ్డూ పై కల్తీ అంటూ ఆరోపణలు చేయడం



తగదని అన్నారు.సుప్రీమ్ కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సిబిఐ చిట్ ఎటువంటి కల్తీ క్లీన్ చిట్ ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలు నిజం కాకపోవడంతో చంద్రబాబు "బాత్ రూమ్"లకు వాడే కెమికల్స్ వాడారంటూ మరోసారి నిరాధార వ్యాఖ్యలు చేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.రాజకియ లబ్ది కోసం దేవుడు, ప్రసాదాన్ని వాడుకోవడం మహాపాపమని విశ్వాసం రాజకీయ సాధనంగా మారకూడదని మాజీ ఎమ్మెల్యే సత్తి పేర్కొన్నారు. ద్రాక్షరామంలో శివలింగ ఛేదన ఘటన, విజయవాడ లో దేవాలయాలు కూల్చివేత సింహాచలం ప్రసాదం లో నత్త అన్నవరం ప్రసాదం లో ఎలుకలు వంటి సంఘటనలు చంద్రబాబు పాలనలో జరిగాయని అవి బయటపడకుండా బెదిరింపులకు దిగింది వాస్తవం కాదా అని మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రశ్నించారు.తాను చేసిన తప్పుని అంగీకరించి ప్రజలు శ్రీ వారి భక్తులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, కొండేటి భీమేష్, ఇంకా పలువురు నేతలు ఉన్నారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా కమిటీ విస్తరణలో బాగంగా సింహాచలానికి కీలక బాధ్యతలు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 11:** అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామానికి చెందిన కాటే సింహాచలం ని తూర్పు గోదావరి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా కమిటీ కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన సేవలు మరింత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియామకానికి సంబంధించిన అధికారిక సర్టిఫికెట్‌ను జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కిన నాగేంద్ర చేతుల మీదుగా కాటే సింహాచలం కి అందజేశారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత




చేరువ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మట్టడి రమణ, గోదావరి జోన్ ఇంచార్జి దున్న సుమన్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీ కోసం పనిచేసే నిజాయితీ గల కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తోందని వారు పేర్కొన్నారు. ఇలాంటి నియామకాలు పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే నూతనంగా పదవులు పొందిన ఇతర నాయకులు, పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కాటే సింహాచలం ని అభినందించారు. పార్టీ పట్ల మరింత అంకితభావంతో పనిచేస్తామని సింహాచలం ఈ సందర్భంగా తెలిపారు.
ఈ నియామకం ద్వారా అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలంలో బీజేపీ ఎస్సీ మోర్చా కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయని, రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలు మరింత వేగంగా సాగుతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# స్వయం సహాయక మహిళల్లో , స్ఫూర్తిని నింపుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమయి

- హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో కేశినేని ఫౌండేషన్ , ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో 3వ రోజు శిక్షణ
- ఎంపీ కేశినేని శివనాథ్,

**అంకుశం న్యూస్ విజయవాడ ఫిబ్రవరి 11:** ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సారధ్యంలో కేశినేని ఫౌండేషన్ , ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. కార్యాలయంలో అందిస్తున్న హ్యాండ్ మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ తయారీ పై శిక్షణను ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎస్.హెచ్.జి మహిళలు సమర్థంగా వినియోగించుకుంటున్నారు. తమ జీవనోపాధి అవకాశాలను విస్తరించుకునేందుకు వారిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని నింపుతోంది.
ఫిబ్రవరి 9 వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో మూడవ రోజు బుధవారం ఎన్.ఐ.ఆర్.డిలో ఎస్.హెచ్.జి మహిళలు పొందిన శిక్షణ వివరాలను తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఈ మేరకు ఒక





ప్రకటన విడుదల చేసిందిహ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్రరావు నేతృత్వంలో ముందుగా గిఫ్ట్ బాక్స్ నిర్మాణం, కొలతలు ఏ విధంగా తీసుకోవాలి, ఉపయోగించే పదార్థాలు, ఫినిషింగ్ ఎలా వుండాలనే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గిఫ్ట్ బాక్స్‌లో ఉపయోగించే కాగితం, కార్డ్‌బోర్డు, డెకరేటివ్ షీట్లు, గ్లూ వంటి పదార్థాల వినియోగం, మడతలు వేయడం, అతికించడం, అంచుల ఫినిషింగ్ వంటి అంశాలపై వివరంగా శిక్షణ ఇచ్చారు. ఇక ప్రాక్టికల్ సెషన్‌లో విద్యార్థులతో స్వయంగా హ్యాండ్‌మేడ్ గిఫ్ట్ బాక్స్ తయారీ చేయించారు. గిఫ్ట్ బాక్స్ కి సంబంధించిన కట్టింగ్, ఫోల్డింగ్, అసెంబ్లింగ్, ఫినిషింగ్, అలంకరణ వంటి దశలను శిక్షణ పొందుతున్న మహిళలతో చేయించారు. అలాగే కొలతల ప్రకారం కట్ చేయడం, అంచులు సరైన అమరికతో సమానంగా వుండేలా నాణ్యత మెరుగుదల పద్ధతులు కూడా నేర్పించారు. శిక్షణ పొందుతున్న మహిళలు పేపర్ బ్యాగ్స్ తో పాటు గిఫ్ట్ బాక్స్ లు తయారు చేశారు.

## పెదపూడి మండలం లో దోమల నివారణ చర్యలు చేపట్టిన అధికారులు

**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 11:** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం శహపురం లో దోమల నివారణకు ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యదర్శి చంద్రకళ



చర్యలు చేపట్టారు. బుధవారం పెదపూడి మండలం శహపురం లో దోమల నివారణకు వివిధ రకాల మిశ్రమ మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచన మేరకు పిచికారి చేయించడం జరిగిందని,గ్రామంలో 15 రోజుల్లో మరోసారి పిచికారీ చేయించడం జరుగుతుందని చెప్పారు.దోమల నివారణకు పెదపూడి మండలంలోని అన్ని గ్రామాల్లో మందు పిచికారి చేయించాలని కార్యదర్శులను ఆదేశించడం జరిగిందని ఎంపీ డిప్యూటీ ఎంపీడీవో అన్నారు.కాగా దోమల బాధతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దోమల నివారణకు విస్తృత చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్నిపరిశీలించిన టిటిడి జేఈవో డా. ఎ. శరత్

**అంకుశం న్యూస్ తిరుపతి ఫిబ్రవరి 11:** తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్ని టిటిడి జేఈవో (వైద్యం & విద్య) డా. ఎ. శరత్ పరిశీలించారు. టిటిడి సాంకేతిక సలహాదారు ఆర్. కొండల రావుతో కలిసి నిర్మాణంలోని భవనాన్ని బుధవారం తనిఖీ



చేశారు.ఈ సందర్భంగా జేఈవో డా. శరత్ మాట్లాడుతూ, చిల్డ్రన్స్ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్దిష్ట సమయాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా జరుగుతుండడంపై ఆయన సంబంధించిన అధికారులను ప్రశ్నించారు. టిటిడి ఇంజనీరింగ్ టెక్నికల్ అడ్వైజర్ సూచనల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు చుట్టూ పచ్చదనం, ఆసుపత్రి లోపల ధైవభక్తి, మనోధైర్యం నింపేలా దేవాతామూర్తుల ఫోటోలను, నిత్యం పర్యవేక్షించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి భవనానికి అవసరమైన ఎలక్ట్రికల్ తదితర మౌళిక సదుపాయాల పరికరాల ఎంపికలో మరింత నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని కోరారు. నూతన భవనానికి సంబంధించి జరుగుతున్న పనులపై ఆసుపత్రి ముందు శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సిఈ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఆర్ ఎంవో డాక్టర్ భరత్, ఎస్.ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం తదితర అధికారులు పాల్గొన్నారు.

## జీవితంలో మరువలేని అనుభూతి

- సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు

**అంకుశం న్యూస్ గుంటూరు ఫిబ్రవరి 11:** దాదాపు 35 ఏళ్ల తర్వాత గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో తొలి వరుసలో కూర్చున్న ఆ సీటు తనకు ఎప్పటికీ మరువలేనిదిగా మిగిలిపోతుందని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. అప్పట్లో దాసరి కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు కే. విశ్వనాథ్, సినీనటుడు చంద్రమోహన్ పక్కన కూర్చోవడం జరిగింది. తాజాగా చిరకాల మిత్రులు, కళాకారులు, జర్నలిస్ట్ ముత్తవరపు సురేష్ బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ నాటకోత్సవాలు 5 రోజులపాటు వైభవంగా జరిగాయి.
ఇప్పుడు, మళ్లీ అదే వేదికపై, ముగింపు సభలో తొలి వరుసలోనే తన చిరకాల మిత్రులు రాజశేఖర్, డి. సూర్యప్రకాశ్ (ఎస్పీ), జర్నలిస్టులు రామారావు, ప్రసాద్ తదితరులతో కలిసి పాల్గొనడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కాలం మారినా, ఆ సీటు ఇచ్చిన స్ఫూర్తి మాత్రం మారలేదని ఆయన అన్నారు.










## అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

- వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 11:** వైసీపీ నాయకులకు నిజాయతీ ఉంటే సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె సహసర సభ్యులతో కలసి పాల్గొన్నారు.





ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం తర్వాతా ఎన్టీఏ శాసనసభా పక్ష సమావేశంలో సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అంతకముందు అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేష్ గారితో మహిళా ఎమ్మెల్యేలు కలిసి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలన్న దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం సరైంది కాదన్నారు. తిరుమల లడ్డూ సహా ఏ అంశమైనా సరే వారిలో నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించే అంశంలో ఈ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..


## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసిన నూతన నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు..

**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 11:** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను నూతన నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. అలాగే అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ ను నూతన నగర పాలక సంస్థ కమిషనర్ కలిసి పూలమొక్క అందించారు.



## కొత్త ట్రాన్స్ఫార్మర్ కు మున్సిపల్ చైర్ పర్సన్ శంకుస్థాపన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 11:** మండపేట పట్టణం 20వ వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ కు మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనిలో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ పై అధిక లోడు ఎక్కువయ్యి విద్యుత్తు సరఫరా కు



అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపద్యంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బుధవారం విద్యుత్తు సిబ్బంది తో కలిసి శంకుస్థాపన చేశారు. రానున్న వేసవిలో విద్యుత్తు సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎలక్ట్రికల్ ఏ.ఈ ముని,ఎలక్ట్రికల్ సిబ్బంది, కార్యకర్తలు పిల్లి శివ, బత్తిన దొరబాబు, గనిపే భూషణం, పెనేడ్డి కృపావతి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం లో గొట్లూరు గ్రామస్తుల అన్నదానం !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 11:** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామస్తులు అక్కడి అనాధ ఆశ్రమం లో బుధవారం ఓ. గంగాధర్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో జి. మురళి, పుష్ప రేఖా, జి. చంద్ర కళ, రమేష్ జగ్గేష్ సచిన్, ఇ. రాము, భార్గవ్ సాయి, జైగణేష్, ఏం. చరణ్ అర్జున్, అనుపమ రమేష్ నేహా రమేష్ మనోహర్ అచ్యుతమయి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ కు ఘనంగా నివాళులు....

బీజేపీ సిద్ధాంతాలకు పునాది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ హరీష్ బాబు

**అంకుశం న్యూస్ ధర్మవరం, ఫిబ్రవరి 11:** భారతీయ జనతా పార్టీ ఆలోచనా ధారకు పునాది వేసిన మహానుభావుడు, ఏకాత్మ మానవవాదం సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి వర్ధంతి సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ స్మరణ దినస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ భారతీయ రాజకీయాల్లో ఒక గొప్ప ఆలోచనాపరుడు, త్యాగమూర్తి, సమాజ సేవకుడని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి సంక్షేమం సాధించడమే నిజమైన అభివృద్ధి అని ఆయన విశ్వసించారని తెలిపారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవవాదం సిద్ధాంతం వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం ఈ నాలుగింటి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న గొప్ప భారతీయ ఆలోచన అని హరీష్ బాబు వివరించారు. సమాజంలోని చివరి వ్యక్తి కూడా అభివృద్ధి ఫలాలను పొందాలి అనే అంత్యోదయ భావన ఆయన ఆలోచనల సారాంశమని పేర్కొన్నారు. మహానుభావుడిగా ఆయన నిలిచారని, నేటి భారతీయ జనతా పార్టీ అభివృద్ధి ప్రయాణానికి ఆయన ఆలోచనలు పునాది రాయిగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, వివిధ మోర్చాలకు చెందిన నాయకులు, మండల స్థాయి నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తాం..

**– : ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలి**

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**






**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 11 :** రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తామని, ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, అరటి ఎగుమతిదారులు, వాటాదారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్‌కు రూ.10,000/- ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఇందుకోసం కోటి రూపాయలు ఇన్సెంటివ్లను ప్రభుత్వం అందజేయనుందని, ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తాడిపత్రి నుంచి రైలు ద్వారా అరటిపండ్ల ఎగుమతి చేపట్టేందుకు, అవసరమైన సహకారం అందించేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన మంత్రులు, కార్యదర్శుల కాన్ఫరెన్స్ లో అరటి ఎగుమతులు పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇన్సెంటివ్ విషయమై హార్టికల్చర్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. అరటి రైలు ఒకసారి విజయవంతం అయితే దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుందని, ఎగుమతి దారులు రైలు ద్వారా అరటి పండ్ల ఎగుమతిని వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అరటి నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని గ్రామాల్లోనూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ మరియు ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతో సంభాషించారు. రైలు ద్వారా అరటి రవాణాలో పరిష్కరించాల్సిన అంశాలపై చర్చించారు.లిఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, అరటి ఎగుమతిదారులు, వాటాదారులు పాల్గొన్నారు.

# బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పనులు వేగవంతం చేయాలి

**– : జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్**




**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 11 :** అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో బుధవారం అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు.

– ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (రా=వా-2020) కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్దీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. బిల్డింగ్ పినరైజేషన్ స్కీం ప్రక్రియ పనులలో మరింత వేగం పెంచాలన్నారు. ఎంఐజి లేఅవుట్ లో పనులు వేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కందుకూరు, కునుతూరు పనులు త్వరితగతిన చేయాలని, అనుమతి పొందని లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. లైసెన్స్ టెక్నీకల్ పర్సన్ పనితీరుపై మానిటర్ చేసేందుకు సమావేశం నిర్వహించాలన్నారు.

– ఈ కార్యక్రమంలో అహుడ పి ఓ ఇషాక్,ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, , జెపీఓ హరీష్ చౌదరి,డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

**- కోడిపందాలు మట్కా పేకాటపై కఠిన చర్యలు**

**- రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశం :**

**- యూ.ఐ ( అండర్ ఇన్వెస్టిగేషన్ ) కేసుల పెండెన్సీ తగ్గించండి**

**-- జిల్లా ఎస్పీపి.జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 11** :అనంతపురం జిల్లాలో ఎక్కడా గంజాయి ఉండడానికి వీల్లేదని ఉక్కు పాదం మోపాలని కోడి పందాలు పేకాటపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలో ఎక్కడా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని పెండింగ్ కేసులలో నిందితులను త్వరగా అరెస్టు చేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోనిలి స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారులి జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు,ూూజూూ& రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 జతీూ.జ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ చీదీఔం, చీణూూ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్షించిన ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు జిల్లా ఎస్పీ జగదీష్ దిశానిర్దేశం చేశారుపోలీస్ స్టేషన్ల వారీగా UI కేసులు తగ్గించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

వచ్చే నెలలో జరుగునున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు బాగా వినియోగించుకునేలా కృషి చేయాలి. ఇప్పటి నుండే కసరత్తు చేయాలని సూచించారుూజూూ కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని... మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను జజుచీూ లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ జగదీష్ ఆదేశించారు.

- రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలన్నారు.

- SC/ST కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

- రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్(IRAD) ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని... మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి అని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారుప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారువృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు.లి నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్లి ఈ నేర సమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ , ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ , డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్ , మహబూబ్ బాషా, సూర్యనారాయణరెడ్డి మరియు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చదువులే ముద్దు ప్రయివేటు చదువులు మాకొద్దు!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 11:**ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే కళాశాల లో తమ తమ విద్యార్థిణీ లను చేర్పించాలని వారికి ఉచితంగా విద్య ఉన్నత విద్య కు బంగారు బాట కల్పిస్తాయని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి పేర్కొన్నారు బుధవారం ఈ మేరకు కరపత్రాలు విడుదల చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయివేటు చదువులు ఎంతో వ్యయం తో కూడుకున్నవి అని అందుకే తల్లి తండ్రులు తమ తమ పిల్లలని ప్రభుత్వ బడులు, కళాశాల ల్లో చదివిస్తే అనుకూలంగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లోబాలికల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి అధ్యాపకులు మహాలక్ష్మి సురేఖ, వనిత, రామాంజునరెడ్డి మల్లికార్జున, ప్రభాకర్, పెద్దన్న, మునుస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి పెరుగుతున్న ఆదరణ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 11:** అభినవ శబరిమల 18 మెట్ల తో విరాజుల్లుతున్న అభినవ శబరిమల శ్రీ ధర్మశాస్త్ర అనపర్తి అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి బుధవారం జరుగుతున్న అన్న సమారాధనకు భక్తుల ఆదరణ పెరుగుతుందని, భక్తులు పుట్టినరోజు సందర్భంగా ను పెద్దల పేరంటాలు సందర్భంగా దాతలు సహకారంతో ప్రతి బుధవారం భక్తులకు అన్న సమారాధన జరుగుతుందని ఈ బుధవారం నాడు నల్లమిల్లి కోటేశ్వర రెడ్డి అనంతలక్ష్మి దంపతులు వెంకట సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు సహకారంతో అన్న సమారాధన జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు గురుస్వామి నల్లమిల్లి భాస్కర రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వామి అనుగ్రహం కలుగుతుందని ఆలయ పురోహితులు అన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి, తేతలి త్రినాధ రెడ్డి,నల్లమిల్లి భాస్కర రెడ్డి భక్తులు దాతలుగా ముందుకు రావాలని కోరుతున్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోదివ్యాంగుల పిల్లలకు పౌష్టికాహారం బుక్స్ స్టేషనరీ పంపిణీ




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి:** అనపర్తి కి చెందిన సత్తి గంగి రెడ్డి ఆశా దేవి గార్ల పెళ్లి రోజు సందర్భంగా రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవిత సెంటర్ లో దివ్యాంగుల పిల్లలకు పుస్తకాలు స్టేషనరీ, పౌష్టికాహారం రొట్లు రస్కు పాలు బిస్కెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, చేవలి శ్రీనివాస్, మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాలుగున్నారు

## ధర్మవరం సబ్ జైలు తనిఖీ

**- ఖైదీలకు ఉచిత న్యాయం కొరకు న్యాయవాదులను ఏర్పాటు చేస్తాం.**

**- జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి ఎన్. రాజశేఖర్.**



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 11:** పట్టణంలోని సబ్ జైల్లో గల ఖైదీలకు ఉచిత న్యాయం కోసం ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అనంతపురం జిల్లా కార్యదర్శి ఎం. రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సబ్ జైల్లోని పలు రికార్డులను వారు పరిశీలిస్తూ, ఖైదీల గదులను, వంటగదిలను వారు పరిశీలించారు. అనంతరం వంటగదిలోని బియ్యము, కందిబేళ్లు, కాయగూరల నాణ్యతను కూడా వారు పరిశీలించి భోజనం యొక్క రుచి తీరును కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారితో నేరుగా మాట్లాడారు. జైల్లో మీకు అన్ని వసతులు ఉన్నాయా? ఏవైనా సమస్యలు ఉన్నాయా? జైలు లో మిమ్మల్ని కలవడానికి బంధువులు వస్తున్నారా? ఏదైనా అసౌకర్యం ఉందా? అన్న విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఖైదీలకు ఉచిత న్యాయంతో పాటు ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసి బెయిల్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఆరో ప్లాంట్ ను వారు పరిశీలించారు. రుచికరమైన భోజనం, ఆరో ప్లాంట్ నీరు ఖైదీలకు ఇచ్చే విధంగా మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఖైదీలు ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చర్యలు కూడా తీసుకోవాలని ఇన్చార్జి సూపర్డెంట్ కు వారు సూచించారు. ఖైదీలు సబ్ జైల్లో సత్ప్రవర్తనతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ ఇన్చార్జ్ సూపర్డెంట్ శివరామకృష్ణయ్య, పానెల్ అడ్వకేటులు ప్రసాద్, పెద్దన్న, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా.... సూర్య హైస్కూల్‌లో మొక్కల నాటే కార్యక్రమం



**అంకుశం న్యూస్ ధర్మవరం, ఫిబ్రవరి 11:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ప్రేరణతో దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాముల్ని చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమ స్ఫూర్తితో, అదే నినాదం తో ధర్మవరం నియోజకవర్గంలో విస్తృతంగా అమలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు హరిత ధర్మవరం స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10,000 మొక్కలు నాటే మహత్తర లక్ష్యంతో చేపట్టిన ఉద్యమానికి కొనసాగింపుగా బుధవారం ధర్మవరం పట్టణంలోని సూర్య హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు పాల్గొని, పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, పాఠశాల సిబ్బందితో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కన. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, గీతాంజలి రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చలపతి గారు, సీతారామయ్య గర్ల్స్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ సీతారామయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పేరెంట్స్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.